RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజా ప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 128 గురువారం, మార్చి 06 2025 , పేజీలు - 4 వెల : 2/- | https://epaper.manaprajaprathinidhi.com | PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

## 15 నెలల్లోనే రూ. 1.65 లక్షల కోట్ల అప్పు

### నాడు అప్పులు చేసి ప్రజల కష్టాలు తీర్చితే..

**నేడు అప్పులు చేసి జేబులు నింపుకుంటున్న సీఎం రేవంత్**



**హైదరాబాద్,మార్చి5:** నాడు బీఆర్ఎస్ చేసిన అప్పు లపై ప్రశ్నించిన కాంగ్రెస్ పార్టీ.. నేడు 15 నెలలకాల ంలోనే రూ. 1.65 లక్షల కోట్లు అప్పులు చేశారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. నాడు అప్పు చేసి 70 లక్షల అన్నదాతలకు అండగా నిలిచి వారికి రైతుబంధు కింద రూ.73 వేల కోట్లు ఖాతాల్లోకి వేసి.. రూ.28 వేల కోట్లు రుణమాఫీ చేసి.. రూ.6 వేల కోట్లతో రైతుబీమా చేసి.. లక్ష 11 వేల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం అందేలా చేసి.. వ్యవసా యానికి 24 గంటల ఉచిత కరెంటు.. పారిశ్రామిక, గృహావసరాలకు 24 కరెంటు అందించి.. కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల, సీతారామసాగర్ కట్టి 45 వేల చెరువులు కుంటలు బాగుచేసి.. 45 లక్షల మందికి పైగా ఆసరా ఫించన్లతో అండగా నిలిచి.. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, కళ్యాణలక్ష్మి, వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు, 30 మెడికల్, నర్సింగ్ కాలేజీలను ఏర్పాటుచేస్తే అప్పులు తప్పని రాద్ధాంతం చేశారని విమర్శించారు. 15 నెలల పాలనలో రూ.1.65 లక్షల కోట్లు అప్పు చేసి.. రుణమాఫీ ఎగ్గొట్టి.. రైతుబంధు ఎగ్గొట్టి.. రైతుబీమా లేకుండా చేసి.. కరెంటుకు కోతలు వేసి.. గురుకులాలను గాలికి వదిలేసి.. కాళేశ్వ రాన్ని ఎండబెట్టి.. పాలమూరు రంగారెడ్డిని పడా వుపెట్టి.. శ్రీశైలం సొరంగం కుప్పకూల్చి 8 మంది ప్రాణాలు బలితీసుకున్న బాధ్యతలేని ప్రభు త్వం ఇది అని కాంగ్రెస్‌పై కేటీఆర్ మండిపడ్డారు. తట్టెడు మట్టి తీసింది లేదు.. ఒక్క పథకం అమలు చేసింది లేదు..

గల్లీలో గాలిమాటలు, ఢిల్లీకి ధనం మూటలు మోసుడు తప్ప.. 15 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏం టి అని నిలదీశారు. నాడు అప్పులు తప్పని అడ్డగోలు అభాండాలు.. నేడు అందినకాడికి అప్పులు అని విమర్శించారు.

## అంతర్గత విషయాలు బయట చర్చిస్తే ఖబడ్దార్

**.కాంగ్రెస్ శ్రేణులకు మీనాక్షి నటరాజన్ హెచ్చరిక**



**హైదరాబాద్,మార్చి5:** పార్టీ అంతర్గత విషయాలపై బయట చర్చ పెట్టొద్దని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ సూచించారు. అంతర్గత విష యాలపై బయట చర్చ పెట్టిన వారిపై చర్యలు తప్పవని అన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన పీసీసీ అనుబంధ సంఘాల సమావేశంలో ఆమె మాట్లాడారు. నివేదికలు ఇవ్వకపోయినా వారి పనితీరు ఏంటనేది తమకు తెలుస్తుందని అన్నారు. పార్టీ కోసం పనిచేస్తున్నది ఎవరు..? పనిచేసినట్లు యాక్టింగ్ చేస్తున్నది ఎవరనేది కూడా తెలుస్తుందంటూ చురకలు అంటించారు. పార్టీ కోసం సమయం ఇవ్వండి.. పార్టీ అంతర్గత విషయాలు బయట చర్చ చేయకండి.. అలాంటి వారిపై చర్యలు తప్పవు అని హెచ్చరించారు. తన పని తీరు నచ్చకపోయినా.. రాహుల్, సోనియాకు ఫిర్యాదు చేయొచ్చు అన్నారు. ఐదు రోజుల క్రితం మధ్య ప్రదేశ్ నుంచి రైలులో హైదరాబాద్?కు వచ్చిన మీనాక్షి నటరాజన్.. పార్టీని సెట్ చేసే పనిలో నిమగ్నమయ్యారు. సింప్లిసిటీకి ప్రాధాన్యం ఇస్తూ.. అంతర్గతంగా ఉన్న సమస్యలకు పరిష్కారం చూపుతూ ఆమె సమావేశాలు సాగుతున్నాయి.

## తప్పులను ప్రశ్నించినందుకే సస్పెండ్ చేశారు

### బీసీల రాజ్యాధికారం కోసం పోరాటం

**- బెదిరింపులకు భయపడేది లేదు**

**: తీన్మార్‌మల్లన్న**



**హైదరాబాద్,మార్చి5:** ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రశ్నించినందుకే పార్టీ నుంచి నన్ను సస్పెండ్ చేశారని తీన్మార్ మల్లన్న తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లా డు తూ... తనను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చే యించి రేవంత్ రెడ్డి చాలా పెద్ద పొరపాటు చేశారని అన్నారు. బీసీలకు రాజ్యాధికారం ఎందుకు రాదో.. చూస్తామన్నారు. "నన్ను సస్పెండ్ చేస్తే.. బీసీ ఉద్యమం ఆగిపోతుందన్న భ్రమలోంచి రేవంత్ బయటకు రావాలి. నాలాంటి వాళ్ళు పక్కన ఉండొద్దని సీఎం రేవంత్ రెడ్డి కోరుకుంటున్నారు. ఈడబ్ల్యూఎస్ కోటాకు ఇబ్బంది ఉండకూడదన్న ఉద్దేశంతోనే కుల గణనను తప్పుగా చూపారు. 90 ఏళ్ళ తర్వాత కుల గణన చేస్తే.. చపట్లు కొట్టేటోడు కూడా లేడు. కుల గణనపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చకు రెడీ. పీసీసీ అధ్యక్షుడిపై ఒత్తిడి చేసి రేవంత్ రెడ్డికి నన్ను సస్పెండ్ చేయించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తానన్న రాహుల్ గాంధీ హామీతోనే కాంగ్రెస్‌లో చేరాను. తన పక్కన వారు బానిస మాదిరి బతకాలని రేవంత్ కోరుకుంటారు. రేవంత్ చేసిన కులగణన చిత్తు కాగితంతో సమానం. సొంత మంత్రులకే ముఖ్యమంత్రి పేరు గుర్తుకు రావటం లేదు" ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. 2011లో రాహుల్ గాంధీ చేసిన పనినే తాను చేసినట్లు తెలిపారు. మన్మోహన్ తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను రాహుల్ గాంధీ చించలేదా?.. కోమటిరెడ్డి బ్రదర్స్‌కు ఒక న్యాయం.. మల్లన్నకు ఒక న్యాయమా? అని ప్రశ్నించారు.

## బీజేపీ, బీఆర్ఎస్ గొంతుకై మల్లన్న మాటలు

### ఎఐసీసీ అధినేతతో పోల్చుకునే స్థాయి మల్లన్నకు లేదు

**: మంత్రి సీతక్క ఆగ్రహం**



**హైదరాబాద్,మార్చి5:** ఎఐసీసీ అధినేత రాహుల్‌గాంధీతో తీన్మార్ మల్లన్న పోల్చుకునే స్థాయి అతనికి లేదని మంత్రి సీతక్క అన్నారు. మల్లన్న వ్యాఖ్యలపై ఆమె బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో మాట్లాడారు. కార్యకర్తల శ్రమతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. కొందరు నేతలు బీజేపీ, బీఆర్ఎస్ గొంతుకలై మాట్లాడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ చేయలేనిది తాము చేశామని.. అభినందించాల్సింది పోయి విమ ర్శలు చేస్తారా అని ప్రశ్నించారు. ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీతో పోల్చుకునే స్థాయి మల్లన్నది కాదని చెప్పారు. కులగణనపై అభ్య ంతరాలు ఉంటే శాసనసభ మండలిలో మాట్లా డాలని అన్నారు. కులగణనకు 50 రోజుల సమయం ఇచ్చామని.. అది సరిపోదా అని మంత్రి సీతక్క నిలదీశారు. కాగా.. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో మంత్రి సీతక్క, షబ్బీర్ అలీ, జానారెడ్డి, జీవన్ రెడ్డి, వీహెచ్ తదితరులు విడివిడిగా గాంధీ భవన్‌లో సమావేశమయ్యారు. పార్టీలో జరు గుతున్న పరిణామాలపై తమ అభిప్రాయాలను చెప్పాలని పీఏసీ సభ్యులను మీనాక్షి నటరాజన్ కోరారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై ఏఐసీసీ కార్యదర్శి వంశీ చంద్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్లన్న వ్యాఖ్యలను ఖండించారు. తన ఓటమికి సీఎం రేవంత్ రెడ్డి కారణం అంటూ మల్లన్న చేసిన వ్యాఖ్యలు కేవలం తన ఉనికి కోసమే అని చెప్పారు. తాను మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా పోటీ చేయాలన్నది అధిష్ఠానం నిర్ణయమని తెలిపారు. తన గెలుపు కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎంతో శ్రమించారని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాల్లో భాగంగానే మహబూబ్ నగర్‌లో బీజేపీ గెలిచిందని అన్నారు. ఎమ్మెల్సీ కవిత జైల్లో ఉండటంతో ఆమెను బయటకు తీసుకు రావడం కోసం బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి అమ్ముడుపోయిందని ఆరోపించారు. గతంలో కేసీఆర్ లాంటి నేతలు ఎంపీగా పని చేసిన మహబూబ్‌నగర్ సిట్టింగ్ సీట్లో బీఆర్ఎస్ డిపాజిట్ కోల్పోయి బీజేపీకి మద్దతు ఇచ్చిందని అన్నారు. ముఖ్యమంత్రి నుంచి గ్రామ స్థాయి కార్యకర్త వరకు ప్రతి ఒక్కరూ తన గెలుపు కోసం సమష్టిగా కృషి చేశారని వంశీ చంద్ రెడ్డి పేర్కొన్నారు.

## అమెరికాలో మరో తెలుగు విద్యార్థి బలి

**దుండగుడి కాల్పుల్లో మరణించిన ప్రవీణ్**

**రంగారెడ్డి,మార్చి5:** ఉన్నత చదువుల కోసం అగ్ర రాజ్యం అమెరికా వెళ్లిన మరో తెలుగు విద్యార్థి బలయ్యాడు. దుండగుడు జరిపిన కాల్పుల్లో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పో యాడు. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల కేంద్రానికి చెందిన గంప రాఘవులు-రమాదేవి దంపతులకు కొడుకు ప్రవీణ్(27), కుమార్తె ఉన్నారు. కుమారుడు ప్రవీణ్ కొంతకాలం కిం దట ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు. అక్కడ విస్కాన్సిన్ మిల్వాంకిలో నివాసం ఉంటున్నాడు. అక్కడే యూనివర్సిటీలో ఎంఎస్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. ఖర్చుల కోసం ఓ స్టార్ హోటల్‌లో పార్ట్‌టైం జాబ్ చేస్తున్నాడు. ఇదిలా ఉంటే ప్రవీణ్ నివాసం ఉండే ఇంటికి సమీపంలోని బీచ్ దగ్గర తాజాగా ఓ దుండగుడు కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో గాయపడ్డ ప్రవీణ్ అక్కడికక్కడే మరణించారు.

## నాడు అడ్డుకొని.. నేడు ఫొటోలకు ఫోజులు

### కాంగ్రెస్‌కు చేతకాని తనంతో రైతులకు నీటి కష్టాలు

**మాజీ మంత్రి హరీశ్‌రావు**

**హైదరాబాద్,మార్చి5:** కేసీఆర్ కృషి ఫలితం.. సీతారామా ప్రాజెక్టు, నెర్రెలు బాసిన సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తెలిపారు. నాడు సీతారామ ప్రాజెక్టును వ్యతిరేకించిన కాంగ్రెస్.. అప్పట్లో అనుమతులు రాకుండా కోర్టుల్లో కేసులు వేశారని అన్నారు. కానీ నేడు కాంగ్రెస్ మంత్రులు, నాయకులు మాత్రం గోదావరి జలాల వద్ద ఫొటోలకు ఫోజులిస్తున్నారని విమర్శిం చారు. తిట్టడం తప్ప.. కట్టడం రాని కాంగ్రెస్‌కు, కేసీఆర్ గొప్పతనం ఇప్పటికైనా అర్థం కావాలని అన్నారు. ఈ ప్రాజెక్టుతో ఒక్క ఎకరాకు నీరు రాదు అన్నోళ్ళు, ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.



కృష్ణా జలాల్లో తెలంగాణ నీటి హక్కులను కాపాడలేని కాంగ్రెస్ చేతగానితనం వల్ల సాగర్ ఆయకట్టుకు కరువు వచ్చిందని హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్ల రోజుకు పదివేల క్యూసెక్కుల కృష్ణ జలాలను ఆంధ్ర తరలించుకుపోతున్న పరిస్థితి అని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో రైతులను ఆదుకునేందుకు ఏకైక మార్గం గోదావరి జలాలను ఒడిసి పట్టి, ఎత్తిపోయడమే అని తెలిపారు. దీన్ని ముందే అంచనా వేసిన నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టుకు రూప కల్పన చేశారని పేర్కొన్నారు. కేంద్రం కొర్రీలను, కాంగ్రెస్ పార్టీ కుట్రలను ఛేదించి వడివడిగా 90 శాతం పనులు పూర్తి చేశారని హరీశ్‌రావు తెలిపారు. ఇదే కాంగ్రెస్ నేతలు నాడు సీతారామ ప్రాజెక్టే వృథా అన్నారని.. అనుమతులు రాకుండా కోర్టుల్లో కేసులు వేయించారని చెప్పారు. కానీ కేసీఆర్ పట్టుబట్టి న్యాయపరమైన చిక్కులు తొలగించి, అత్యంత క్లిష్టమైన అటవీ పర్యావరణ అనుమతులు సాధించి సీతారామ ప్రాజెక్టును పూర్తి చేయించారని పేర్కొన్నారు.

## వచ్చే నెల నుంచి భారత్‌పై సుంకాలు విధింపు

**కాంగ్రెస్ సంయుక్త సమావేశంలో ట్రంప్ ప్రకటన**



**వాషింగ్టన్,మార్చి5:** వచ్చే నెల నుంచి భారత్‌పై సుంకాలు విధించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. తాజాగా ట్రంప్ కాంగ్రెస్ సంయుక్త సెషన్‌లో ప్రసంగించారు. దాదాపు గంట 40 నిమిషాల పాటు ట్రంప్ ప్రసంగించారు. అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత కాంగ్రెస్ సెషన్‌లో ప్రసంగించడం ఇదే తొలిసారి. ఈ సెషన్‌లో భారత్, చైనా, కెనడా దేశాలపై సుంకాలు విధిం చ నున్నట్లు స్పష్టం చేశారు. భారత్, చైనా సహా పలు దేశాలపై ఏప్రిల్ 2 నుంచి అమలుల ోకి రానున్నట్లు ట్రంప్ ప్రకటించారు. కొన్ని దశాబ్దాలుగా అమెరికాపై కొన్ని దేశాలు అధిక సుంకాలు విధిస్తున్నాయి. యూరోపియన్ యూనియన్, చైనా బ్రెజిల్, భారత్ వంటి చాలా దేశాలు తమ నుంచి అధిక సుంకాలు వసూలు చేస్తున్నాయి.



**అహంకారానికి నిలువెత్తు రూపం జగన్**

### జగన్ విమర్శలపై కౌంటర్ ఇచ్చిన మంత్రి లోకేశ్

**అమరావతి,మార్చి5:** అహంకారానికి ప్యాంటు, షర్టు వేస్తే జగన్ లాగే ఉంటుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. అసెంబ్లీకి రాకుండా ఇంట్లో కూర్చుని అబద్దాలు చెబితే ప్రజలు నమ్మరని అన్నారు. అసెంబ్లీకి వచ్చి మాట్లా డితే నిజాలంటే మేమూ చెబుతామని అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. అధికారంలో ఉన్నా, కోల్పోయినా జగన్ ప్రజలకు దూరంగానే ఉన్నా రని మండిపడ్డారు. పరదాల ప్రభుత్వం పోయాక రాష్ట్రంలో పరదాల అమ్మకాలు తగ్గాయని వ్యాఖ్యానించారు.

## లెక్కలు తప్ప...అన్నింటా సున్నాలే

### బడ్జెట్‌పై నిలదీసిని వైకాపా అధినేత జగన్

**అమరావతి,మార్చి5:** కూటమి ప్రభుత్వ పాల నలో సంక్షేమం పేరుతో ప్రతీ వర్గాన్ని చంద్ర బాబు మోసం చేశారని, బడ్జెట్ గారడీతో అది బయటపడిందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో ఆయన బడ్జెట్ వ్యవహారాలపై మీడియాకు వివరించారు. అసెంబ్లీలో ప్రతిపక్షం చెబుతు న్న మాటలు వినడం లేదు. అందుకే మీడి యా ముందుకు వచ్చాం. చంద్రబాబు నాయు డు ప్రభుత్వం రెండు బడ్జెట్‌లు ప్రవేశపెట్టింది. సూపర్ సిక్స్, 143 హామీల కోసం అరకొర కేటాయింపులు చేశారు. అన్నిరకాలుగా మోసం చేసిన తీరు తేటతెల్లంగా కనిపిస్తోం దని అన్నారు. బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ కాస్త బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ అయ్యింది. ఎన్నికలకు ముందు



సూపర్ సిక్స్, సెవెన్ అంటూ ఊదరగొట్టారు. చంద్రబాబు దత్తపుత్రుడు కలిసి మేనిఫెస్టో రిలీజ్ చేశారు. ప్రతీ ఇంటికి బాండ్లు పంచారు. 20 లక్షల ఉద్యో గాలు,. రూ.3 వేల నిరుద్యోగ భృతి సాయం అన్నారు. ఇప్పుడు హామీలపై అడిగితే సమా ధానం లేదు. రెండు బడ్జెట్‌లలోనూ నిధులు కేటాయించలేదు. ప్రజలను మోసం చేసిన తీరు స్పష్టంగా కనిపిస్తోంది. తొమ్మిది నెలల్లోనే 4 లక్షల ఉద్యోగాలు ఇచ్చేశామని చెప్పారు . గవర్నర్‌తో అబద్దాలు చెప్పించారని అన్నారు. ఆత్మ స్తుతి పరనింద అన్నట్లుగా బడ్జెట్ ప్రసంగం ఉంది. తొలి బడ్జెట్ లో కేటాయి చింది బోడి సున్నా. ఈ ఏడాది కూడా నిరుద్యోగ భృతి ఇవ్వలేదు. ప్రతి నిరుద్యోగికి భృతి రూ.72 వేలు ఎగనామం పెట్టారు. 2024-25 సోషియో ఎకనమిక్ సర్వేలో ఎంఎస్ఎంఈ సెక్టార్‌లో 27 లక్షల ఉద్యోగాలిచ్చామని చెప్పారు. బడ్జెట్ లో ప్రతిపాదించకుండా లక్షల ఉద్యోగాలు ఎలా ఇచ్చారని అన్నారు. జగన్ చెప్పినదానికంటే ఎక్కువ ఇస్తున్నామని ఫోజులు కొడుతున్నారు. ఉద్యోగాలు ఇవ్వకపోగా.. ఉన్న ఉద్యోగాలను పీకేస్తున్నారు. పారిశ్రామిక వేత్తలను బెదిరిస్తున్నారు. ఏపీ రావాలంటే కంపెనీలు భయపడుతున్నాయన్నారు.

## ఎపిని ఆర్థికంగా గట్టెక్కించండి

### ఆర్థికమంత్రి నిర్మలా సీతారమన్‌కు చంద్రబాబు వినతి

**హోంమంత్రి అమిత్ షా, గడ్కరీలతో భేటీ**





**న్యూఢిల్లీ,మార్చి5:**ఎపిని ఆర్థికంగా ఆదుకునేం దుకు ఇతోధికంగా నిధులు అందించాలని కేం ద్రానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు విన్నవి ంచారు. ఈ మేరకు ఆర్థిక మంత్రి నిర్మలాసీ తారామ న్ తో చర్చించారు. దిల్లీ పర్యటనలో భాగ ంగా కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అయ్యారు.మధ్యాహ్నం కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసి.. అరకు కాఫీతో పాటు ఓ జ్ఞాపికను అందజేశారు. చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు రామో ్మహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్.. అమిత్ షాతో సమా వేశమై వివిధ అంశాలపై దాదాపు గంట పాటు చర్చించారు. అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్‌ను కలిశారు. చంద్రబాబు తో పాటు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కూడా నిర్మలా సీతారామన్‌ను కలిసి.. రాష్ట్ర బ్జడెట్ ప్రతులను ఆమెకు అందజేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఏపీకి ఆర్థికంగా మరిన్ని వెసులుబాట్లు కల్పించే అంశంపై నిర్మలా సీతారామన్‌తో సీఎం, ఆర్థిక మంత్రి చర్చలు జరిపారు.

# ప్రభుత్వ ఆదాయానికి గండి


**మనప్రజాప్రతినిధి//సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గకి నమస్కరించి వ్రాయునది

**విషయము :** రాయికోడ్ మండలము, నాగ్వార్ గ్రామం లో సర్వే నెం 91 భూమిలో ఎలాంటి అనుమతి లేకుండా అక్రమ వెంచర్ ఏర్పాటు పై తెలియజేయుట గురించి


అమ్మా!

పై విషయాన్ని పురస్కరించుకొని తమారితో మనవి చేయునది ఏమనగా మేము బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ తరఫున సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం నాగ్వార్ గ్రామ శివారులోని 91 సర్వేనెంబర్ లో చుట్టూ ఫీనిషింగ్ ఏర్పాటు చేసి రోడ్లు వేసి బందులు పాతరని గ్రామ పంచాయతీ కార్యదర్శి, మండల పంచాయతీ అధికారి దృష్టికి తీసుకెళ్లగా అభూమికి ఎలాంటి డీటిసీపీ పర్మిషన్ తీసుకోలేదని తెలిపారు.. దీనిపై తమరికి తెలియజేయునది ఏమనగా నాగ్వార్ గ్రామములో ప్రభుత్వము యొక్క ఎలాంటి అనుమతులు లేకుండా అనగా నాలా అప్రూవల్ లేకుండా అక్రమంగా ఫామ్ ల్యాండ్ వెంచర్ చేసి అమాయకులైన ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి అట్టి వెంచర్ లో గుంటల చొప్పున అమ్ముచున్నారు.దీని పైన మేము అధికారులను ఎం పి ఓ,ఎం పీడీవో సంప్రదించగా వారు తూ తూ మంత్రంగా నోటీసు లు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఇదే విషయంపై మేము ఎంపీడీ వో దృష్టికి తీసుకెళ్లగా డాగ్ లు వేస్తున్నారా? అని బెదిరింపులకు పాల్పడంపై మేము దీనిపై ప్రెస్ మీట్ పెట్టిన తరువాత ఎంపీడీవో ఆఫీస్ లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగి




ఇట్లు
బహుజన సమాజ్ పార్టీ జిల్లా కమిటీ సంగారెడ్డి
(1) Uday. (Mohan)
(2) (Manaiah)
(3) (Sudheer)

కంప్యూటర్ ఆపరేటర్ జహీర్ మా పైన తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కొన్ని గ్రామపంచాయతీ లకు డేటా ఎంట్రీ ఆపరేటర్ గా ఉండి విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ రియల్ ఎస్టేట్ పై మక్కువ ఉన్న ఈయన పై గతములో నాగ్వార్ గ్రామం సర్వే నెం 79 లో భూమి విషయములో పట్టాదారు చనిపోయిన విషయం తెలుసుకుని అదే పేరు ఉన్న వ్యక్తి ఆధార్ కార్డ్ ను లింక్ చేపించి రైతుబందును 5000 చొప్పున పంచుకున్నారనే ఆరోపణలు


దీని పైన మేము అధికారులను (MPO,MPDO) గార్లకు సంప్రదించగా వారు తూ తూ మంత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఇదే విషయంపై మేము MPDO గారి దృష్టికి తీసుకెళ్లగా డాగ్ లు వేస్తున్నారా అని బెదిరింపులకు పాల్పడంపై మేము దీనిపై PRESSMEET పెట్టిన తరువాత MPDO ఆఫీస్ లో పనిచేస్తున్న అవుట్ sourcing ఉద్యోగి COMUPUTER ఆపరేటర్ జహీర్ మా పైన తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కొన్ని గ్రామపంచాయతీ లకు డేటా ఎంట్రీ ఆపరేటర్ గా ఉండి విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ రియల్ ఎస్టేట్ పై మక్కువ ఉన్న ఈయన పై గతములో నాగ్వార్ గ్రామం సర్వే నెం 79 లో భూమి విషయములో పట్టాదారు చనిపోయిన విషయం తెలుసుకుని అదే పేరు ఉన్న వ్యక్తి ఆధార్ కార్డ్ ను లింక్ చేపించి రైతుబందును 5000 చొప్పున పంచుకున్నారు
05 MAR 2025
Cont.2.


కూడా ఉన్నాయి.కావున గ్రామ పంచాయితీ కార్యదర్శి, మండల పంచాయతీ అధికారి, ఎంపీడీఓ ఇట్టి అక్రమ వెంచర్ నిర్మాణము పై స్పందించకుండ, డిస్మెంటల్ చేయకుండా వెంచర్ నిర్వాహకులకు వత్తాసు పలుకుతున్న వీరిపై ఉద్యోగ రీత్యా చర్యలు తీసుకోగలరని మనవి చేస్తున్నాము.ఇట్లు బహుజన్ సమాజ్ పార్టీ జిల్లాకమిటీ సంగారెడ్డి

# ఎండిన కాలువలను పొలాలను పరిశీలించిన

## వంటేరు ప్రతాప్ రెడ్డి నూనె కుమార్ యాదవ్ పార్టీ శ్రేణులు

**మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్:**ఎండిపోతున్న పొలాలు, నిర్మానుష్యంగా మారిన పూర్తి కానీ కాలువలను పరిశీలించారు వంటేరు ప్రతాప్ రెడ్డి. బుధవారం రోజు మండల పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, రైతులతో కలిసి కొండపాక మండలపరిధిలోని దమ్మక్క పల్లి గ్రామంలో ఎండిన పోయిన పంట పొలాలను పరిశీంచారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మా బిఆరెస్ ప్రభుత్వ సమయం లోఎర్రటి మండుటెండల్లో కూడా కనిపించే చెరువులు, డాము లు నేడు ఎడారి లాగా మారిపోయాయి అన్నారు. ఇదంతా కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధత పాలనా వల్లే అంటూ, గోదావరి జలాలతో నిండుకుండలా ఉండే తపాస్ పల్లి నుండి కొండపాక మండలానికి డీ -4 కాలువ నేడు పిచ్చి చెట్లు, పూడిక మట్టితో నిండి పోయి రైతుల పాలిట యమ పాషాలు గా మారాయి అన్నారు. కెసిఆర్ హయాంలో పచ్చని పొలాలు, గోదావరి జలాలతో ఎటు చూసినా పచ్చని పొలాలతో కనులకు విందు గా కనపడేది కానీ ఇపుడు నీళ్లు అందక ఎండిపోతున్న పొలాలు మాత్రమే కనపడుతున్నాయి అన్నారు. పెట్టుబడులు పెట్టి ఎండిపోతున్న పొలాలను చూస్తూ కన్నీరు పెట్టె రైతుల శాపం కాంగ్రెస్ ప్రభుత్వానికి కచ్చితంగా తగులుతుంది అన్నారు. ఇటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి తపస్పల్లి రిజర్వాయర్ నుండి డీ-4కెనాల్ ద్వారా కొండపాక మండల రైతులకు అందించాలని డిమాండ్ చేసారు. లేని పక్షంలో రైతులతో కలిసి రాజీవ్ రహదారిని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు మాజీ ఎఫ్డీసి ఛైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, సుమారు ఆరు వేల ఎకరాల పంటలను రేవంత్ రెడ్డి అనాలోచిత పాలనలో నాశనం అవుతున్నాయి





అన్నారు.ముందు చూపు లేని కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వాయర్లను, చెరువులను, చెక్ డాంలను నింపక పోవడంతో భూగర్భ జలాలు అడగంటి పోయి బోర్లు ఎండిపోతున్నా యనన్నారు. ఈ విషయం లో అధికారులకు,ఈఎంసి, డీఈ, ఏ ఈ లు, ఇరిగేషన్ అధికారులకు ఎన్ని ఫోన్లు చేసిన నీటి సమస్య తీర్చే నాదుడే కరువయ్యారుఅన్నారు. గజ్వేల్ నియోజక వర్గానికి అందాల్సిన నీటిని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ జిల్లాకు తరిలించుకు పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ ర్యగల సుగుణ, దుర్గయ్య, మాజీ జెడ్పిటిసి అనంతుల అశ్విని ప్రశాంత్, మాజీ ఎంపీపీ రాధాకృష్ణారెడ్డి,హెమ్మల రాజిరెడ్డి,సంజీవరెడ్డి, రవీందర్, సురేందర్ రెడ్డి, ముస్త్యాల కనకయ్య, అహ్మద్,కురాటీ రమేష్, నరసింహరెడ్డి , కనకయ్య, దున్నసాయిలు, నర్సయ్య, తిరుపతి, ఎలుకరాజిరెడ్డి,గొట్టేఎల్లయ్య,వెంకటేశం,నిల వెంక టేశం,పిడిచెట్టి శ్రీనివాస్,ఎండీ మజార్, వడ్ల రాములు,చెంది మల్లికార్జున, రాములు,అంబటి భాను,యాదగిరి,సున్నం భాస్కర్,కోడెల మల్లేశం,ఐలయ్య,స్వామి,విష్ణు,సీతకనకయ్య,పెరుగు ఆంజనేయులు,స్వామి,చంద్ర శేఖర్,గొడుగు యాదగిరి రైతులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్షిప్‌లు విడుదల చేయాలి

### నేషనల్ బంజారా మిషన్ ఇండియా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :**మూడేళ్ళుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బుధవారం ఎనబిఎంఐ స్థానిక కార్యాలయంలో నిర్వహించ పత్రిక సమావేశంలో నాయకులు రవి రాజ్ రాథోడ్ మాట్లాడుతూ ప్రభుత్వం స్కాలర్‌షిప్,ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులతో పాటు





యాజమాన్యాలు ఇబ్బందులు పడుతున్నారని రవి రాజ రాథోడ్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని ఏర్పాటు చేయకపోవడంతో విద్యారంగం కుంటు పడుతుందన్నారు. విద్యాసంస్థను నిర్లక్ష్యం చేసేలా ప్రభుత్వం అడుగులు వేయడం దుర్మార్గమైన చర్య అని ఆరోపించారు.కళాశాల మూసివేతలతో విద్యార్థులు చదువును మధ్యలోనే ఆపివేయాల్సిన దుస్థితి ఎదురవుతుందన్నారు. వెంటనే ప్రభుత్వం స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని రవి రాజ్ రాథోడ్ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# గత ప్రభుత్వంలో ఇచ్చిన టిట్కో గృహాలను పరిశీలించిన.. వినుత కోట..

### జనసేన ఇంఛార్జి వినుత కోటా కలిసిన ఏర్పేడు మండలం, వికృతమాల పంచాయతీలో టిడ్కో ఇళ్ళ వాసులు..

**ప్రజా ప్రతినిధి ఏర్పేడు మండలం :**తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కి చెందిన టిడ్కో ఇళ్లు ఏర్పేడు మండలం, వికృతమాల పంచాయతీలో కేటాయించడం జరిగింది. వారికి ఎలాంటి సదుపాయాలు గత ప్రభుత్వంలో కల్పించలేదని,చాలా వరకు ఇళ్లు కేటాయించలేదని , దాదాపు 1800 ఇళ్లు కట్టినా కూడా కనీస వసతులు లేవని టిడ్కో ఇళ్ళ వాసులు ఈరోజు రేణిగుంట లోని పార్టీ కార్యాలయం వద్ద జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి వినుత కోటా గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అక్కడ 7 బోర్లు ఉంటే కనీసం 2 కూడా పని చెయ్యడం లేదని, బస్ సౌకర్యం లేక స్కూల్ పిల్లలు 5 కి. మీ నడిచి వెళ్తున్నారని, వారి ప్రాంతంలో రేషన్ ఇవ్వడం లేదని, కొంత మందికి పెన్షన్ లు ఇవ్వడం లేదని, డ్రైనేజ్ కాలువలు లేవని తెలిపారు. ఈ సమస్యలను తప్పక టిడ్కో చైర్మన్ శ్రీ వేముల పాటి అజయ్ కుమార్ తిరుపతి ఎమ్మెల్యే తిరుపతి మునిసిపల్ కమిషనర్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తామని వినుత ప్రజలకి హామీ ఇవ్వడం జరిగింది. త్వరలో తిరుపతి ఎమ్మెల్యే తో కలిసి టిడ్కో ఇళ్లను పరిశీలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మునికుమార్,వరదరాజులు పాల్గొన్నారు




# విద్యార్థులు ఉపాధ్యాయులు అయినవేళ





**మనప్రజాప్రతినిధి//అక్బర్పేట్ భూంపల్లి:**సిద్దిపేట జిల్లా అక్బర్పేట్ భూంపల్లి మండలంలోని ఎనగుర్తి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి శ్రీ దోమకొండ అంజయ్య సార్ గారు హాజరై నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదగాలని మరియు క్రమశిక్షణతో బాగా చదువుకొని ఉన్నత స్థానాలు అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు మరియు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించినటువంటి ప్రధానోపాధ్యాయులు గారు శ్రీ రాజి రెడ్డి సార్ గారు ఉపాధ్యాయురాలు శ్రీమతి కవిత మేడం గారు, సంధ్యా మేడం గారు భరత్ గారు అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ శ్రీమతి కవిత గారు మరియు మధ్యాహ్న భోజన కార్మికులు రవీందర్ గారు లక్ష్మమ్మ, రమణ విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం హుండీల లెక్కింపు






**శ్రీశైలం//మనప్రజాప్రతినిధి:**(06:03.2025) జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.5,89,55,455 /-లు నగదు రాబడిగా లభించింది.ఈ హుండీ ఆదాయాన్ని భక్తులు గత 16 రోజులలో (17.02:2025 నుండి 04,03,2025 వరకు) సమర్పించడం జరిగింది.ఈ నగదుతో పాటు 87 గ్రాముల500 మిల్లీగ్రాముల బంగారం, 5 కేజీల 850 గ్రాముల వెండి లభించాయి.అదేవిధంగా యుఎస్ఏ డాలర్లు- 885, యూఏఈ నిరమ్స్ 105, యూకే ఫౌండ్స్ 80, సింగపూర్ డాలర్లు -2, కెనడా డాలర్లు- 5 మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమములో దేవస్థానం అధికారులు, సిబ్బంది,శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి గణపతి స్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలం మార్చి 5( మన ప్రజా ప్రతినిధి) :**లోక కల్యాణం కోసం దేవస్థానం (05.03.2025) ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది.కాగా ప్రతి బుధవారం,సంకట హరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారి సేవగా)నిర్వహించబడుతున్నాయి.ఈ ఉదయం సాక్షిగణపతి స్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం,పుష్పోదకం,కలశోదకం,శుద్ధజలంతోఅభిషేకం నిర్వహించబడింది.తరువాత స్వామి వారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది.ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది.అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది.కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షి గణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## ప్రతి రైతు 14 అంకెలు గల కార్డును పొందాలని... ఏవో షణ్ముగం సూచన...



**ప్రజా ప్రతినిధి ఏర్పేడు మండలం :**వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునికరణ చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 14 అంకెల ప్రత్యేక విశిష్టత గుర్తింపు సంఖ్య ఆధార్ కార్డు తరహాలో రైతులకు అందించనుందని ఏవో షణ్ముగం అన్నారు. విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ చంద్ర మాట్లాడుతూ ప్రతీ రైతు కూడా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలవివిధ పథకాలు, రాయితీలు పొందాలంటే ప్రతి రైతు 14 అంకెల విశిష్టత సంఖ్య నమోదు చేసుకోవాలన్నారు. ఏవో మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే పథకాలు పిఎం కిసాన్,అన్నదాత సుఖీభవ రాయితీలు,పెట్టుబడి మరియు రాయితీలు,పంటల బీమా,పంటలకు కనీస మద్దతు ధర, పంటల రుణాలు మరియు వివిధ రకాల వ్యవసాయ అనుబంధ రంగాల శాఖల సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.రైతు వచ్చేటప్పుడు పట్టాదారు పాసుపుస్తకం లేదా 1- బి, ఆధార్ కార్డు,మరియు ఆధార్‌నెంబర్‌కు లింక్అయిన ఫోన్ తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో కందాడు గ్రామ రైతులు మునీశ్వర్, సత్యం,కందాడు పంచాయతీ డీలర్ బాలాజీ,శ్రీహరి భక్తవస్తలం రాజు,సురేంద్ర రాజు, సదాశివ పురం డీలర్ తులసి మునెయ్య సరస్వతి కండ్రిగ గ్రామ రైతులు,సచివాల సిబ్బంది పాల్గొన్నారు.


## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెగా మేళా లో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్ ఉప్పల్ ఎమ్మెల్యే






**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ ఉప్పల్ :**మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ పరిధిలోని బద్ర గ్రాండ్ హోటల్ లో జరిగిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెగా మేళా లో మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ గారితో పాల్గొని MSME Outrech Camp ద్వారా లోన్ పొందిన లబ్ధిదారులకు లోన్ కాపీ నీ అందజేయడం జరిగింది.ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన బ్యాంక్ అకౌంట్ కూడా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లోనే వుంది అని ఈ బ్యాంక్ ద్వారా అనేక ఉపయోగాలు ఉన్నాయి అని విద్యార్థుల లోన్ వల్ల పేద విద్యార్థులు కూడా బయటి దేశములో చదువుకునే అవకాశం వుంటుంది అని ఆయన అన్నారు.వినియోగదారులకు ఎల్లప్పుడూ వుండాలి అని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ భాస్కర్ రావు రఘునాథ్ ,సుధాకర్ ,పడ్నాయక్ బ్యాంక్ సిబ్బంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడు పదవివిరమణ వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 05:**మెదక్ జిల్లా చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామం పిఎసిఎస్ మాజీ చైర్మన్ తాడెం వెంగళరావు,సోదరుడు హనుమంతరావు ప్రధానోపాధ్యాయ పదవి విరమణ సందర్భంగా తూప్రాన్ మండలం నర్సంపల్లి గ్రామంలో ప్రస్తుతం ప్రధాన ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ రోజున పదవీ విరమణ వీడ్కోలు సమావేశంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమంలో చెరుకు విజయ రెడ్డి( అమర్), సోలిపేట ప్రసాద్ రెడ్డి, మనోహరాబాద్ మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి, తాండ్ర విజయపాల్ రెడ్డి, మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అరుణ శ్రీ మల్టి స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శబిరం



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట 05-03,2025:** అరుణ శ్రీ మల్టి స్పెషలిస్ట్ వారి సౌజన్యంతో చేగుంట మండల పరిధిలోని కర్నాలపల్లి గ్రామపంచాయతీ ఆఫీస్ యందు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది, వైద్య శిబిరంకు 162 మంది పేషేంట్ల రాగ వీరికి నిపుణులైన వైద్యులు పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పోగ్రామ్ చెర్మన్లు ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి







**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ కాప్రా కుషాయిగూడ:** సోనియా గాంధీ నగర్ ఫేస్-3 అధ్యక్షులు కనకయ్య ఆధ్వర్యంలో క్రిష్ణ రెడ్డి నగర్ కామన్, కుషాయిగూడ లో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంబించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎండల తీవ్రత రోజురోజు కూ పెరిగిపోతున్నదని నిత్యం పరిసర ప్రాంతాలనుంచి నుంచి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని,వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.చలివేంద్రం ఏర్పాటు అభినందనీయమని, బాటసారులు దాహార్తిని తీర్చేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు ,వివిధ కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం

## కాంగ్రెస్ నాయకుల హామీ

### గ్రామీణ ప్రాంతాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం

**మన ప్రజాప్రతినిధి తెలుగు దిన పత్రిక ప్రతినిధి మార్చ్ 05 :**సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం నల్లంపల్లి గ్రామంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనరసింహ గారి ఆదేశాల మేరకు నల్లంపల్లి గ్రామంలో 5 లక్షల ఎన్ఆర్ఈజీయస్ నిధులతో కాంగ్రెస్ పార్టీ నాయకులుసీసీ రోడ్డు పనులు ప్రారంభించారు.సొసైటీ చైర్మన్ బగిలి నాగిశెట్టి పాటిల్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని త్వరలోనే మురికి కాలువలు ఎండాకాలంలో వాటర్ ప్రాబ్లమ్ రాకుంట ప్ర





త్యేక చర్యలు తీసుకుంటామని గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అవేర్నిశలు కృషి చేస్తుందని గ్రామాల సర్వతో ముక అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని కాంగ్రెస్ ప్రభు త్వం లో ప్రతి లబ్ధిదారునికి న్యాయం చేస్తామని గ్రామంలో వున్నా ప్రతి ఒక్క సమస్యను మంత్రి గారీ దృష్టికి తీసుకెళ్లి ఒక్కొకటి పరిష్కారిస్తామని చెప్పడం జరిగింది ఈ యొక్క కార్యక్రమం లో సోసైటీ చైర్మన్ నాగిశెట్టి పాటిల్,కాంగ్రెస్ నాయకులు బగిలి బసంతి పాటిల్,నల్లంపల్లి కాంగ్రెస్ అధ్యక్షులు మనయ్య,బర్దిపురం వీరన్న, బగిలి సిద్దన్నపాటిల్,ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కల్గొండ రాజు, మొగులప్ప,వై శ్రీను,పాల్గొన్నారు అలాగే కాలనీ వాసులు, బర్దిపురం విట్టల్, రవి,పడమటి శివకుమార్, బర్దిపురం కృష్ణ,శ్రీను, జి రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడంతో వారికీ హృదయపూర్వక ధన్యవాదములు తెలిప్యారు

## పోలీస్ కుటుంబాలకు ఉచిత కంటి వైద్య పరిక్షలు :పోలీస్ కమిషనర్

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :**పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం వాసన్ ఐ కెర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరిక్షల వైద్య శిబిరాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు. పోలీస్ కమిషనర్ సూచనల మేరకు పోలీస్ హెడ్ క్వార్టర్స్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బుధవారం రెండు వందల మంది పోలీస్ కుటుంబ సభ్యులు పాల్గొని ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా పోలీస్ సిబ్బందికి ఆరోగ్యవంతమైన కంటి చూపు కోసం ఈ మెగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.తమ కంటి చూపును మెరుగు పరచుకోవడం,అలాగే కంటి చూపుసరిగా లేని వారికి రాయితీలో శస్త్ర చికిత్సలు, కళ్ళజోళ్ళను పంపిణీ చెయ్యడం జరుగుతుందని





అన్నారు. ఈనెల 12 వ తేది వరకు పోలీస్ కళ్యాణ మండపంలో కంటి వైద్య నిపుణులు అందుబాటులో వుంటారని,వివిధ రకాల కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వారు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ నర్సయ్య, సుశీల్ సింగ్,డాక్టర్ శివరామ్, రాజేష్, జితేందర్, అప్సర్,సాయిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సాగునీరు అందక రైతుల కష్టాలు

**మనప్రజాప్రతినిధి//చేర్యాల :**చేర్యాల మండల కేంద్రంలోని శివారు గ్రామాలు నీరు లేక పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిసి మాజీ జెడ్పిటిసి గిరికొండల్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ని ఇక్కడ గ్రామాలకు తీసుకువచ్చి రైతుల బాధలను వివరించారు పక్కనే రంగనాయక సాగర్ కాలువలో నీటి వస్తుండడంతో మా గ్రామాలకు కూడా నీరు ఇవ్వమని ఇరిగేషన్ శాఖ అధికారులను కోరితే తమపై అక్రమ కేసులు పెడుతున్నారని నీళ్లు లేక మా పంట పొలాలు ఎండిపోతున్నాయని పంటలు ఎండిపోతే మాకు ఆత్మహత్యలే శరణ్యం అని ఎంపీ కి వివరించారు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి ఇక్కడి నీటి సమస్య గురించి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో మాట్లాడి సమస్యను వివరించారు మంత్రి కూడా సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు ఇరిగేషన్ శాఖ





అధికారులను ఐదు గ్రామాల ప్రజలకు నీరు అందించాలని ఆదేశించారు తపాస్ పల్లి రిజర్వాయర్ లో నీరు లేక పంటలు ఎండిపోతుంటే మీరు ఇక్కడ రంగనాయక సాగర్ నుండి నీరు వస్తున్న రైతులకు నీరు ఇవ్వకపోవడం చాలా బాధాకరమని ఆయన అన్నారు సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి అయిన హరీష్ రావు సాగునీటి కాలువలను ప్లానింగ్ లేకుండా చేసి ఇక్కడి గ్రామాల ప్రజలను ఇబ్బందులు గురి చేశారని ఇప్పటికీ అయినా అధికారులు ఆ తప్పులను సరిదిద్ది ఇక్కడి గ్రామాల ప్రజలకు సాగు తాగునీరు కొరత లేకుండా చూడాలని ఆయన ఆదేశించారు ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గిరికొండల్ రెడ్డి, ఐదు గ్రామాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## ఖమ్మం లోజరుగు రాయల సుభాష్ చంద్రబోస్ 9వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ.. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్

**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 05:**ఈనెల9న ఖమ్మం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు మిత అతివాదాలకు వ్యతిరేకంగా ప్రజాపందకే పోరుసలిపిన కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న) తొమ్మిదవ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో పోస్టల్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు గంటా శ్రీను డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి శరత్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో విప్లవద్యమ నాయకుడిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఆ తర్వాత న్యూ డెమోక్రసీ పార్టీకి దాదాపుగా రెండున్నర దశాబ్దాలు కు పైగా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశాడని కేంద్ర కమిటీ నాయకుడుగా ఉన్నాడని ఖమ్మం వరంగల్ పశ్చిమగోదావరి ఏజెన్సీ ఉద్యమానికి దశాబ్దకాలం పునాదులు వేస్తూ తీవ్రంగా కొనసాగించాడని నాడు పార్టీ తనకప్పగించిన ఏజెన్సీ ప్రతిఘటన దళ రక్షణకు వాటిని నిలబెట్టుటకు శృతి దాడులను ఎదుర్కొనే దళాలను ఉద్యమాన్ని నిలబెట్టడానికి తన జీవితాన్నంతా రంగరించి కృషి చేశాడని అన్నారు. అలానే మైదాన ప్రాంత ఉద్యమ అండదండలు లేకుండా ఏజెన్సీ ఉద్యమం నిలబడదని విశ్వసించి మైదాన ప్రాంత ఉద్యమ నిర్మాణానికి తీవ్రమైన కృషి చేసిచనిపోయాడని వారు 1969 డిగ్రీ ను వదిలేసి ఎస్ఎఫ్ లో కామ్రేడ్ బస్సులు వెంకటేశ్వరావుతో పనిచేస్తూ ఆ తర్వాత 1970 -72 ప్రాంత నాటికి రహస్య జీవితంలోకి వెళ్లిపోయాడని 50 సంవత్సరాల పాటు రహస్య జీవితం గడుపుతూనే పార్టీ రాష్ట్ర కమిటీ




సమావేశంలో 2016 మార్చి 9న బ్రెయిన్ స్ట్రోక్ కి గురై అమరుడు అయ్యారని వారు తెలిపారు. పార్టీలో 1980 నుంచి కామ్రేడ్ డీవీకే వివి గార్ల నాయకత్వంలో అతివాద అవకాశవాద పందాకు వ్యతిరేకంగా అంతర్గత పోరాటం జరిగిందని సరైన ప్రజాపంతా కోసం విప్లవ ఉద్యమాన్ని సరైన దశలో నడిపేందుకు అవసరమైన వ్యూహం ఎత్తుగడల కోసం కూడా అంతర్గత పోరాటం నడిచిందని ఈ అంతర్గత పోరాటంలో కామ్రేడ్ రావన్న దృఢంగా నిలబడ్డారని వారు తెలిపారు. ఖమ్మం లో జరుగు 9వ వర్ధంతి సందర్భంగా ఫాసిజం వర్గ వైరుధ్యాలు అనే అంశంపై విద్య పరిరక్షణ కమిటీ జాతీయ నాయకులు రమేష్ పట్నాయక్ గారు, మను స్మృతి-మార్కెట్ సంస్కృతి అనే అంశం మీద సీనియర్ సంపాదకులు ప్రముఖ రచయిత కేస్ సతీష్ చంద్ర గారు, రవన్న జీవితం సైదాంతిక కృషి సిపిఐ ఎంఎల్ మాస్ ల్యాండ్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కేజీ రామ చంద్ర గారు బోధిస్తారని వారు తెలిపారు.9న ఖమ్మం లో జరుగు వర్ధంతి సభకు ప్రజలు ప్రజాస్వామిక వాదులు విద్యార్థులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి తాటి రాజు,నాయకులు బొజ్జ విశ్వనాథం, చెన్నారావు, కొత్తపల్లి పున్నయ్య, పాలకొల్లు సత్యం, వెంకటేశ్వరరావు, పాలకొల్లు విశ్వనాథం, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్నేహ మహిళా మండలి ఆధ్వర్యంలో ఘనంగా ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు ..







**ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**
**కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే**

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ ఉప్పల్ :**ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఒక స్త్రీ తన ఇంటి తో పాటు సమాజాన్ని దేశాన్ని అభివృద్ధి చేస్తుందని స్త్రీలు ప్రతి రంగంలో అగ్రస్థానంలో నిలిచే మంచి నిర్వాహకులుగా పేరు ప్రతిష్టలు తెచ్చుకుంటున్నారని మహిళలు నిరంతరం శ్రమిస్తూ విశ్రమించరని స్త్రీల వలన భావితరాలకు శిక్షణ రక్షణ కలుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరే టర్ పన్నాల దేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయ కులు సాయి జెన్ శేఖర్, గంధం నాగేశ్వర్ రావు, యా దవ్ ,శ్రీశైలం యాదవ్ బోదాసు నరేష్ , చంద్ర శేఖర్ , మురళి రణమ ,చంద్రం మహిళ మండలి అధ్యక్షురాలు మదన, సుజాత, భారతి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి...

**ప్రతి నెలలో మూడు సార్లు ట్యాంకులను శుభ్రం చేయాలి... అవసరమైన చోట్ల అధనపు పైప్లైన్లు, అధనపు ట్యాంకులు**
**- ఎమ్మెల్యే సంజీవరెడ్డి**



**మన ప్రజా ప్రతినిధి మార్చ్/05/ నారాయణఖేడ్:-** తాగునీటి సమస్యపై అధికారులు ప్రధానంగా పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి కోరారు. బుద వారం నారాయణఖేడ్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నారాయణ ఖేడ్ ప్రాంతంలో ఎండా కాలంలో నీటి ఎద్దడి ఉండ కుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, తాను ఈఎన్సీని కోరానన్నారు. ఈ మేరకు అధికారులు నియోజకవర్గంలోని గ్రామాల్లో పర్యటిం చి సమస్యలు తెలుసుకున్నారన్నారు. మిషన్ భగీరథ ద్వారా నిరంతరం నీటి సరఫరా ఉం డడం కోసం డెడికేటెడ్ విద్యుత్ లైన్ అంతరాయం లేకుండా విద్యుత్ను సరఫరా చేయడం కోసం పనులు చేయిస్తున్నామన్నారు. ఇప్పటికే బోరంచ వద్ద విద్యుత్ మోటార్లకు మరమ్మత్తులు చేయించామని, అంతే కాకుండా గూడురు వద్ద కొత్త మోటార్లను ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బోరం చ పథకం ద్వారా నీటి సరఫరా మెరుగు పడిందని, ప్రత్యేకంగా నారాయణఖేడ్ మున్సిపాలిటీతో పాటు ఎన్రూట్ గ్రామాలకు నీటిని సరఫరా చేయాలి

# గుండెపోటుతో మృతి చెందిన ఉపాధి కూలీని ప్రభుత్వం ఆదుకోవాలి

**వ్య.కా.సం.నేత ధనుంజయనాయుడు విజ్ఞప్తి**




**సూర్యాపేట (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక)** :సూర్యాపేట జిల్లా మోతే మండలం కూడలి గ్రామంలో గుండెపోటుతో మృతి చెందిన ఉపాధి కూలి నిమ్మరబోయిన మహేష్ ను ప్రభుత్వం ఆదుకోవా లని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం(B K M U) సంఘం కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ఉపాధి పనికి వెళ్లి ఎండకు తాళలేక ఇంటి వద్దకు వచ్చి మృతి చెందాడని అందువల్ల మహేష్ కుటుంబానికి 10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని,అతని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగ అవకాశము కల్పించాలని,ఆయన డిమాండ్ చేశారు. నిన్న మోతే మండలం సందర్శించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలా ల్ పని ప్రదేశంలో మంచినీరు టెంటు ఏర్పాటు చేయాలని సూచన చేశా రని జిల్లాలో ఎన్ని చోట్ల పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పి స్తున్నారో ఏపీవోలు సమాధానం చెప్పాలని గతంలో కొన్ని వంద లసార్లు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పని ప్రదేశాల లో పరిశీలించి ఉపాధ పని ప్రదేశాల్లో కనీస సౌక ర్యాలైన మంచినీరు టెంట్ మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని విజ్ఞ ప్తి చేసినప్పటికీ అధికారులు చెవిలో పెట్టకపోవడం వలన మహే ష్ దుర్మరణం పాలయ్యాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఉ పాధి కూలీలకు ఈ వేసంగిలో ఊరికి రెండు కిలోమీటర్ల దూరం కంటే ఎక్కువ దూరం ఉంటే కూలీలకు ప్రయాణ సౌకర్యం కల్పిం చాలని ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఉపాధి కూలీలందరికీ 10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షు డు రెమిడాల రాజు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి ఎగ్బాల్ ఉన్నారు

# పదవి విరమణ చేసిన దామోదర్ రెడ్డిని సన్మానించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**వనపర్తి జిల్లా5 మన ప్రజా ప్రతినిధి :**వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం ఏదుల మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఉద్యోగం చేస్తూ బుధవారం రోజు పదవి విరమణ పొందిన దామోదర్ రెడ్డిని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి సన్మానించడం జరిగింది. తన సహచర ఉపాధ్యాయ బృందం, బంధుమిత్రులు కూడా దామోదర్ రెడ్డిని ఘనంగా సన్మానించడం జరిగింది. డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి మాట్లాడుతూ అన్ని ఉద్యోగాల కెల్లా ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని అన్నారు. నేటి బాలలను అక్షరాసులుగా తీర్చిదిద్ది సమాజంలో వివిధ ఉద్యోగాలలో స్థిరపడటానికి సరైన ఉపాధ్యాయుడే కారణం అవుతారు కావున విద్యార్థులు ఉపాధ్యా యులను గౌరవించాలని అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో దామో దర్ రెడ్డి క్రమశిక్షణతో స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్నన లను పొందిరని అన్నారు. పదవి విరమణ అనేది అనివార్యమని ప్రతి ఒక్కరు పదవి విరమణ పొందవలసి వస్తుందని అన్నారు. దామోదర్ రెడ్డి భావి జీవితం సుఖ శాంతులతో, ఆయురారో గ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సహదేవ్, ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్, బంధుమిత్రులు పాల్గొనడం జరిగింది.



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**దేవేందర్ రెడ్డి**

**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్:**
తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం సింగోజి రమేష్ కొంతకాలంగా నా ఆరోగ్యానికి గురై మంగళవారం రాత్రి 8 గంటలకు మరణించాడు. విషయం తెలుసుకున్న ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులకు ఐదువేల రూపాయలు స్థానిక నాయకులచే ఆర్థిక సాయం అందజేశా రు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని సంతాప సందేశం పంపారు.



# మితిమీరిన వేగంతో ద్విచక్ర వాహనదారుడు మృతి..




**ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా:**బైకును మితిమీరిన వేగంతో నడిపారు. రామానుజ సర్కిల్ వద్ద బైకును అదుపు చేయలేక రక్షణ గోడను ఢీకొని అలాగే పైకి ఎగిరిపడ్డారు. రక్షణ గోడపైన పడిన యువకుడు మృతిచెందగా రోడ్డుపై పడిన మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. తిరుపతి లోని ఫ్లైఓవర్పై మంగళవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి ఈస్ట్ ఎస్ఐ బాలకృష్ణ తెలిపి న ప్రకారం అన్నమయ్య జిల్లా మదనపల్లెకు చెందిన అభిరామా నాయుడు. తిరుపతిలోని ఓ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. సహ విద్యార్థి సునీల్తో కలిసి తిమ్మినాయుడుపాలెంలో ఒక గదిని అద్దెకు తీసుకుని వుంటున్నాడు. వీరిద్దరూ కలసి ద్వి చక్ర వాహనంలో తిరుచానూరుకు వెళ్లారు. మంగళవారం వేకువజామున తిరుగు ప్రయాణంలో స్థానిక మామిడి కాయల మండీ వద్ద గరుడ వారధిపైకి ఎక్కారు. ఆర్టీసీ బస్టాండు వైపు అతి వేగం తో వస్తున్నారు. రామానుజపల్లి సర్కిల్ వద్దకు రాగానే ద్విచక్ర వాహనం అదుపు తప్పి పక్కనే వున్న డివైడర్ను ఢీకొంది. ఈ ఘటనలో అభిరామా నాయుడు (24) డివైడర్పై పడి తలకు బల మైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. అతడివెనుక కూర్చుని ఉన్న సునీల్ కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. ఇతడ్ని చికిత్స నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు. ఈ ఘటనకుప్రధాన కారణం అతి వేగం నిర్లక్ష్యమే కారణమని ఎస్ఐ చెప్పారుజరిగిన ఘటనపై కేసు నమోదు చేశారు

# విద్యుత్ సబ్స్టేషన్ నిర్మాణం ఆపాలని అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం అందించిన కాలనీవాసులు









**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 5:**మెదక్ పట్టణ కేంద్రంలోని సుభాష్ నగర్ కాలనీ వార్డ్ నెంబర్ 17 నందు విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం నిలిపివేయాలని కాలనీవాసులు ఈరోజు అడిషనల్ కలెక్టర్ ఎం నగేష్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా సుమారు 100 కుటుంబాలు ఇక్కడ నివాసం ఉంటున్నామని ఈ సబ్ స్టేషన్ వలన సుభాష్ నగర్ కాలనీ వాసులకు ప్రమాదం ఉందని , ఈ సబ్ స్టేషన్ మరొక స్థలంలో,మార్చి నిర్మాణం చేపట్టాలని ,ఈ స్థలంలో స్కూల్ గాని రెసిడెన్షియల్ స్కూల్ గాని నిర్మించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జి పోచయ్య , కే మహిపాల్ , ఆర్ గోపాల్ , జి గణేష్ , ముస్తఫా , ఫెరోస్ ఇతరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచుకు పుస్తె మట్టెలు అందజేత

**వాసవి క్లబ్,ఆర్యవైశ్య సంఘం**





**మన ప్రజా ప్రతినిధి కొండపాక /కుకునూరుపల్లి మండల్ :**పేదింటి ఆడపడుచు వివాహానికి పుస్తె మట్టెలు, పెండ్లి చీర, గాజులు, 50 కిలోల బియ్యం, వంట సామాగ్రి, జిల్లా వి105ఏ రీజియన్ టు జోన్ 1 ఉమ్మడి కొండపాక మండల వాసవి క్లబ్, కుకునూరుపల్లి మండల ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో వారి కుటుంబానికి అందజేశారు. కుకునూరు పల్లి గ్రామానికి చెందిన మేరబిక్షపతి మహేశ్వరి దంపతుల కూతురు మాధురి వివాహానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ని ఆస్తులు డబ్బులు సంపాదించిన కలగని సంతోషం నిరుపేద కుటుం బాలకు సాయం చేయడంలో ఎంతో సంతోషం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొండపా క మండల వాసవి క్లబ్ అధ్యక్షుడు ఉప్పలరాజు,సెక్రటరీ వేముల శివప్రసాద్,కోశాధి కారి కాపర్తి రాజకుమార్, పిఆర్ఓ నంగునూరీ రఘువీరు, ఆర్య వైశ్య సంఘం సభ్యులు, గజ్వేల్ ఆర్యవైశ్య మహాసభ ఇంచార్జ్ ఉప్పల పాండురంగం,కుకునూరు పల్లి ఆర్యవైశ్య్య సంఘం అధ్యక్షులు గంగిశెట్టి పాండురంగం,మాజీ అధ్యక్షులు గంగిశెట్టి శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.